నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శుక్రవారం 29 డిసెంబర్ 2023 FRIDAY, DECEMBER 29, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 8




ఆలేరు మండలం సాయిగూడెంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

# ప్రజా పాలనకు శ్రీకారం



**ఆరు గ్యారెంటీ స్కీముల కోసం దరఖాస్తులు షురూ**

- జిల్లాలో తొలి రోజు 75 గ్రామ సభల నిర్వహణ
- గ్రామానికి రెండు నుంచి నాలుగు కౌంటర్ల ఏర్పాటు
- హెల్ప్ డెస్క్, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు
- ప్రజలకు అవగాహన, ప్రచారం కల్పించని యంత్రాంగం
- దరఖాస్తులకు జనం నుంచి స్పందన అంతంతే..
- అప్లికేషన్ కౌంటర్ల వద్ద కనిపించని రద్దీ
- హాజరైన ప్రభుత్వ విప్ అయిలయ్య, ఎమ్మెల్యేలు కుంభం, వేముల

3లో..



చౌటుప్పల్ మండలం లింగారెడ్డిగూడెంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆరు గ్యారెంటీల పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ షురూ అయ్యింది. గురువారం నుంచి ఆయా గ్రామాల్లో పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలిరోజు కావడంతో ప్రజల నుంచి పెద్దగా స్పందన లేదు. కౌంటర్ల వద్ద రద్దీ కనిపించలేదు. దరఖాస్తుల స్వీకరణపై ప్రచార లోపం కొట్టొచ్చినట్లు కనిపించింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 11,132 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో గురువారం 75 గ్రామ సభలు నిర్వహించగా, శుక్రవారం 77 గ్రామ సభలు నిర్వహించనున్నారు. ప్రజా పాలన కార్యక్రమం వచ్చే నెల ఆరో తేదీ వరకు కొనసాగనుండగా, అప్పటి వరకు అప్లికేషన్లు చేసుకునే వెసులుబాటు ఉంది. ఆలేరు, మోటకొండూరు మండలాల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, వలిగొండలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రామన్నపేటలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

*– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ)*



యాదగిరిగుట్ట ఆలయ తిరువీధుల్లో స్వామివారి ఊరేగింపు

# అధ్యయనోత్సవాలు పరిపూర్ణం

## ఆరు రోజులుగా అత్యంత వైభవంగా అలంకార సేవలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలో ఈ నెల 23న ప్రారంభమైన అధ్యయనోత్సవాలు గురువారం పరిపూర్ణమయ్యాయి. నిత్యారాధనలు అనంతరం లక్ష్మీనరసింహ స్వామిని అలంకరించి ఆళ్వారుల ముందు ప్రబంధ పారాయణాలను పఠించి, భక్తుల దర్శనార్థం తిరుమాఢ వీధుల్లో ఊరేగింపు సేవను నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు తిరుమంజన, నవకలశ స్నపన మహోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు నల్లన్‌థీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వేంకటాచార్యులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, వేద పండితులు పాంచరాత్రగమ సంప్రదాయ రీతిలో వైభవంగా జరిపారు. అనంతరం అధ్యయనోత్సవాలకు విచ్చేసిన దివ్య ప్రబంధ పారాయణికులను ఆలయ అధికారులు ఘనంగా సన్మానించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గుట్ట ప్రధానాలయంలో తిరుప్పావై పూజలను వైభవంగా చేపట్టారు. గోదాదేవి శ్రీరంగనాయకుడిపై రచించిన పాశురాలను అర్చకులు పఠించారు.

*– యాదగిరిగుట్ట, డిసెంబర్ 28*

8లో..

## బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గూండాల దాడి

# దుర్మార్గమైన చర్య

- ఘర్షణలు తెలంగాణ సమాజానికి మంచిది కాదు
- సురేశ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
- జిల్లా మంత్రులు దీనిపై చొరవ తీసుకోవాలి
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
- ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- చికిత్స పొందుతున్న సురేశ్‌కు పరామర్శ



సురేశ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిశోర్

సూర్యాపేట, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : ఎన్నికలు జరిగి నెల రోజులు కూడా అవకముందే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడడం దుర్మార్గమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఆదర్శ రైతు, కేసీఆర్ వీరాభిమాని అయిన మెండె సురేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేశ్‌ను మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌తో కలిసి జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఇరువురు నేతలు ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగదీశ్‌రెడ్డి ఘర్షణలు తెలంగాణ సమాజానికి మంచిది కాదన్నారు. రాజకీయ

మిగతా 6లో...

## కాల్వల పెండింగ్ పనుల

# నివేదికను అందజేయాలి

6లో..

- కలెక్టరేట్‌లో అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
- పనుల పురోగతి, భూ సేకరణ వివరాలపై ఆరా



కలెక్టరేట్‌లో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి